శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త



## వేడుకగా సాగిన సంగమేశ్వరుడి రథోత్సవం



**సంగం ఏప్రిల్ 12 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సంగంలో పరుశరాముడి చేత ప్రతిష్ఠంచబడ్డ అత్యంత పవిత్రపుణ్యక్షేత్రమైన శ్రీకామాక్షి సమేత సంగమేశ్వరుని సన్నిధిలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా రథోత్సవం కన్నుల పండుగగా సాగింది. మొదట విఘ్నేశ్వరపూజ, రథంగహోమం, బలిహరణం, వాస్తు పూజా తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామి వారిని రథాదరుడుగా చేశారు. ఆలయ వద్ద నుండి బయలు దేరిన రథం పురవీధుల గుండా పయనించింది. పెద్ద ఎత్తున భక్తులు రథోత్సవంలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. కొంతమంది రథం కింద గుమ్మడికాయాలు వుంచి, టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. మరికొంతమంది మహిళలు రథంపైన మిరియాలు చెల్లి మొక్కులు తీర్చుకున్నారు. రథం వెంట కోలాటం ప్రత్యేకంగా నిలిచింది. పెద్ద ఎత్తున యువకులు కాషాయ రిబ్బన్లు కట్టుకొని హరహర మహాదేవ అంటు నినాదాలు చేశారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి నైవేద్యాలు సమర్పించారు. ఉభయకర్తలుగా కోటు దయాకర్‌రెడ్డి, హేమలతలు వ్యవహరించారు. రథోత్సవాన్ని కోటు రమణారెడ్డి పర్యవేక్షించారు. సంగం సిఐ రవినాయక్, సంగం ఎస్ఐ నాగార్జునరెడ్డి బందోబస్తు ఏర్పాటు చేశారు. ట్రాన్స్‌కో ఏఇ విజయ్‌కుమార్ సిబ్బంది వెంటనే విద్యుత్ పునరుద్దించారు.

## బారాషహీద్ దర్గా అభివృద్ధి నిధులకు వినూత్న పోరాటం



**నెల్లూరు టౌన్, ఏప్రిల్12, ప్రభాతవార్త:** నెల్లూరులోని బారాషహీద్ దర్గా అభివృద్ది నిధులకోసం వినూత్న పోరాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని నెల్లూరు గ్రామీణ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ప్రకటించారు. బుధవారం ఆయన బారాషహీద్ దర్గా ప్రాంగణాన్ని సందర్శించి దర్గాలో దుప్పట్లు అలంకరించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో దర్గా అభివృద్దికి ఆర్థిక అనుమతి మంజూరుకోసం నెల రోజులలో లక్షమందితో చరవాణి టెక్స్ మెసేజ్ వాట్సప్ మెస్సేజ్ ఫోస్ట్ కార్డులద్వారా ముఖ్యమంత్రి కార్యాలయానికి ముఖ్యమంత్రి కార్యదర్శి ధనుంజయరెడ్డిలకు ఈప్రసార మాధ్యమాలు చేరేల వినూత్న పోరాట కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. గతంలో తాను ముఖ్యమంత్రితో చర్చించి దర్గా అభివృద్దికి 7.50కోట్ల రూపాయలు దర్గా ప్రాంగణంలో అధునాతన రీతిలో మసీదు సిర్మాణానికి మరో 7.50కోట్ల రూపాయలు మంజూరు చేయించడం జరిగిందన్నారు. ఈ మేరకు మొత్తం 15కోట్ల రూపాయలు నిదులు విడుదలకు జీవొకూడా జారీచేయడం జరిగిందన్నారు. ఆర్థికశాఖ అనుమతిలేని ఈజివొ ఎందుకే పనికిరాని చిత్తుకాగితం లాంటిదని ఎం.ఎల్.ఎ ఎద్దేవా చేశారు. ఆర్థిక అనుమతికోసం ముఖ్యమంత్రి దగ్గరనుంచి అధికారుల వరకు తన చెప్పులు అరిగిపోయేలా తిరిగినప్పటికి ఎలాంటి ఫలితం లేనందున ఉద్యమబాటగా వినూత్న పోరాట నిరసన కార్యక్రమాన్ని ప్రజలందరి సహకారంతో పూనుకోవడం జరిగిందన్నారు. షయ్యద్ షమీ ఉస్సేని, అబుబకార్, పాల్గొన్నారు.

## జొన్నవాడ మల్లికార్జునస్వామి కామాక్షితాయికి 27 న మహాకుంభాబిషేకం



**బుచ్చి ఏప్రిల్ 12 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జున స్వామి కామాక్షితాయి సన్నిధిలో 15 సంవత్సరాల తరువాత ఈనెల 27 నుండి మే 3 వరకు మహాకుంభాభిషేకం జరగనున్నట్లు జొన్నవాడ దేవస్థానం ఛైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు తెలిపారు. బుధవారం ఇఒ వెంకటసుబ్బయ్య, పాలక మండలి సభ్యులతో ఆయన విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రాజ్యసభసభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఆయన సతీమణి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి (టిటిడి మెంబర్ )దంపతులు, ప్రముఖ పారిశ్రామికవేత్త కొలన్ రాజారెడ్డి, పూజితమ్మ దంపతులు సహకారంతో కోవూరు శాసనసభ్యులు సూచనల మేరకు ఆలయంలో మహాకుంభాభిషేకం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 1969లో కంచిపీఠాదిపతులు చంద్రశేఖరసరస్వతీ స్వామి ఆద్వర్యంలో ఒకసారి మహాకుంభాబిషేకం నిర్వహించడం జరిగిందని, మరలా 2008లో కొలన్‌రాజారెడ్డి పూజితమ్మ దంపతుల చేతులు మీదుగా మహాకుంభాభిషేకం జయేంద్రసరస్వతీ, విజయేంద్ర సరస్వతీ వారి శిష్యబృందంతో జొన్నవాడకు విచ్చేసి 5 రోజులు ఇక్కడే వుండి మహాకుంభాబిషేకం నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రస్తుతం ఈ మహాకుంభాబిషేకం ఈ సంవత్సరం నిర్వహించడం చాలా అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. మన దేవస్థానం భక్తులు బెంగూళూరు, హైదారబాద్, తమిళనాడు ,మన రాష్ట్రంలో భక్తులు నవరాత్రుల సమయంలో పెద్ద ఎత్తున వచ్చి ప్రదక్షణాలు చేసి అమ్మవారి కృపకు పాత్రులు అవుతుంటారు. అయితే పెద్ద ఎత్తున భక్తులు వస్తుండడంతో ఆలయంలో భక్తులు తిరిగేందుకు ఇబ్బందిగా ఉన్నింది. ఆ సమయంలో కొలన్ రాజారెడ్డి, పూజితమ్మ, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంతిరెడ్డి దంపతులకు ఈవిషయం తెలియజేయడంతో ఆలయాన్ని వెడల్పు చేయాలని కోరగా దానికి అయ్యే ఖర్చు మేము పెట్టుకుంటాం చేయమనడంతో ఈకార్యక్రమానికి శ్రీకారం చుట్టం జరిగిందని చెప్పారు. 12 సంవత్సరాలకు ఒకసారి ఈ మహాకుంభాభిషేకం చేయాల్సి వుంది. అయితే కరోనా కారణంగా కొంత ఆలస్యం అయింది. 15 సంవత్సరాల తరువాత ప్రస్తుతం ఈ మహాకుంభాభిషేకాన్ని నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. మహాకుంభాబిషేకం దేశం మొత్తం తెలిసే విధంగా చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కుంభాభిషేకంలో పాల్గోని స్వామి వారి కృఫకు పాత్రులు కావాలని ఆయన పిలుపునిచ్చారు. 7 రోజులలో ఒక్కరోజు అయినా భక్తులు పాల్గోని అమ్మవారి కృఫకు పాత్రులు కావాలని కోరారు. అమ్మవారి ఆలయం అభివృద్దికి దాతలు వల్లూరు రవీ ం ద్రరెడ్డి, కామాక్షమ్మ దంపతులు దాతృత్వంతో ఆలయం ముందు పెద్దఎత్తున రేకుల షేడ్డు వేయడం జరిగిందని తెలిపారు. అలాగే ఆలయంలో 95 లక్షల రూపాయాలతో చుట్టు రేకుల షేడ్డు వేసేందుకు ముందుకు వచ్చారని ఆయన తెలిపారు. శ్రావణ మాసంలో 8వ నెలలో కోటి కుంకుమార్చన కూడా చేయనున్నట్లు తెలిపారు. దేవస్థానం సంప్రోక్షణ చేయనున్నట్లు తెలిపారు. వల్లూరు రవీంద్రరెడ్డి, కామాక్షమ్మ దంపతులు గాలిగోపరానికి సుమారు 25 లక్షల రూపాయాలతో కాకినాడ నుండి పెయింటింగ్ వేసేవారిని పిలిపించి వేయించడం జరుగుతుందని చెప్పారు. ఈకార్యక్రమంలో రాజ్యసభసభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంతమ్మ, కొలన్‌రాజారెడ్డి, పూజితమ్మ, శ్రీదర్‌రెడ్డి, బుజ్జిరెడ్డి వీరందరు కలిసి ఈ పెయింటింగ్ వేస్తున్నట్లు తెలిపారు. గర్భగుడిలో దారబంద్యాలు దెబ్బతినడంతో బెంగుళూరుకి చెందిన రజనమ్మ, సోదరి మాదవి, లక్ష20 వేల రూపాయాలతో గ్రానైట్ రాయి మార్చేందుకు దాతృత్వం వహించారు. అలాగే పూజితమ్మ పది లక్షల రూపాయాలతో దారబంధ్యాలు, గ్రానైట్, ఆరుబయట శివలింగం ప్రతిష్ట చేయనున్నారని తెలిపారు. అలాగే విజయవాడకు చెందిన అజయ్‌కుమార్ లక్షా 20 వేల రూపాయాలతో సుబ్రమణ్యంస్వామి సన్నిధిలో అభివృద్ది కార్యక్రమాలు చేసేందుకు ముందుకు వచ్చివున్నారని చెప్పారు. అలాగే నెల్లూరుకి చెందిన శంకర్‌రెడ్డి ,స్మిత వారు కూడా 50 లక్షలరూపాయాలతో బ్రాస్ వేసేందుకు ముందుకు వచ్చారని తెలిపారు .అలాగే బయట ఫ్లోరింగ్‌కి 6 లక్షల రూపాయాలతో మల్లికార్జుననాయుడు, సాయిసధా హైదారాబాద్ వాస్తవ్యలు చేయిస్తున్నట్లు ఆయన తెలిపారు. అద్దాల మండపం సుమారు 7 లక్షరూపాయాలతో దశరదరామయ్య, యానదామ్మ చేయిస్తున్నట్లు తెలిపారు. సుమారు 5 లక్షల రూపాయాలతో గోశాల నిర్మాణాం బండి వేణుగోపాల్‌రెడ్డి ఒక్క గోవు ఆలయంలో ఉండే విధంగా చేయిస్తున్నారని చెప్పారు. అలాగే బెంగులూరు ఐజి మువ్వా చంద్రశేఖర్ 22 లక్షల రూపాయాలతో గాలిగోపురం వద్ద ఆర్చి, గేట్లు చేయిస్తున్నారు. అలాగే పల్లవ గ్రానైట్స్ అధినేత సుబ్బారెడ్డి 60 లక్షల రూపాయాలతో నూతన అన్నదాన భవనాన్ని నిర్మాణం చేస్తున్నారు. ఎంపి బాలసౌరి, రాజ్యసభసభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఎంపి నిధులు 10 లక్షల రూపాయాలతో ఇవ్వడం జరిగిందని దానికి సంబంధించిన పని జరుగుతుందని తెలిపారు. ఇవ్వన్ని దేవాదాయశాఖ అనుమతితో చేస్తున్నట్లు తెలిపారు. కోటికుంకుమార్చన నాటికి ఈ పనులన్ని పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అలాగే మేనెల 10 నుండి బ్రహ్మోత్సవాలు 20 వరకు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. దాతల సహకారంతో బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నట్లు తెలిపారు. అమ్మవారికి జరిగే ఈకార్యక్రమాలకు భక్తులు తరలి వచ్చి స్వామి, అమ్మవారి కృషకు పాత్రులు కావాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు గంగాప్రసాద్, ట్రస్టు బోర్డు మెంబర్లు తిరుమూరు సుప్రజ, గుంటూరు కామేశ్వరీ, కాగోల్లు పద్మ, గుమ్మ రఘురామయ్య, ముంగరశివకుమార్, శశిస్వామి, పాల్గోన్నారు.

## విద్యాశాఖలో సమీక్షా సమావేశం



**ఉదయగిరి ఏప్రిల్ 12 ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని ఎంఇఒ కార్యాలయంలో సమగ్ర శిక్షణ రాష్ట్ర జాయింట్ డైరక్టర్ వాసుదేవరావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు దేశంలో ఏరాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యావ్యవస్థకు ఇస్తున్న ప్రాధాన్యత విద్యార్థుల పట్ల వారికి అవసరమైన బోజన వసతి సదుపాయాలను పరిపూర్ణంగా వారికి అందే విధంగా చూడాలని తెలిపారు. జగనన్న విద్యాకానుక ప్రతి ఒక్కరికి గత మూడు సంవత్సరాల నుండి ఖచ్చితంగా అందిస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంఇఒ షేక్ మస్తాన్‌వలి తదితరులు పాల్గోన్నారు.

## శివయ్యను తాకిన సూర్యభగవానుని కిరణాలు



**కందుకూరు, ఏప్రిల్12, ప్రభాతవార్త** కందుకూరు పట్టణంలోని స్కందపురి సోమేశ్వరాలయంలో బుధవారం ఒక అద్భుతం చోటుచేసుకుంది. ఆలయగర్భగుడిలోని శివలింగానికి సూర్యభగవానుని కిరణాలు తాకాయి. శ్రీ శోభకృతనామ సంవత్సరం ఉత్తరాయణం, వసంతరుతువు, చైత్రమాసం, కృష్ణపక్షం, అందునా సప్తమి రోజు కావడం విశేషం. ఉదయం అమృత గడియల్లోశివలింగాన్ని సూర్యభగవానుని కిరణాలు తాకడం గొప్పవిశేషమని పూజారులు పేర్కొన్నారు. ఈ దృశ్యాన్ని చూసిన భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## కలెక్టర్‌గా హరినారాయణ్ బాధ్యతల స్వీకరణ



**నెల్లూరు అర్బన్, ఏప్రిల్12, ప్రభాతవార్త** జిల్లా నూతన కలెక్టర్‌గా బుధవారం యం.హరినారాయణ్ బాధ్యతలు స్వీకరించారు. ఈ నేపథ్యంలోకలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ యం.హరినారాయణ్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ రోజు జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించడం జరిగిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్నసంక్షేమ పథకాలను అర్హులైన అన్ని వర్గాల ప్రజలకు అందించడంతోపాటు ప్రభుత్వ ప్రాధాన్యతా పథకాల నిర్దేశించిన లక్ష్యాల సాధనకు కృషి చేస్తానన్నారు. జిల్లాలో ముఖ్యమైన రామాయపట్నం పోర్టు, ఫిషింగ్ హార్బర్ తదితర ప్రాజెక్టు పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా సమగ్రాభివృద్ధికి కార్యాచరణ అమలు చేసి రాష్ట్రంలో జిల్లాను మందంజలో నిలిపేందుకు తనవంతు బాధ్యతను నిర్వర్తిస్తానని కలెక్టర్ వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను సకాలంలో అర్హులైన అన్నీవర్గాల ప్రజలకు అందించడంతో పాటు అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, మీడియా అందరి సహకారంతో జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ యం.హరినారాయణ్ పేర్కొన్నారు.

## ఎస్పీగా తిరుమలేశ్వరరెడ్డి బాధ్యతల స్వీకరణ



**నెల్లూరు క్రైమ్, ఏప్రిల్12, ప్రభాతవార్త:** ఎస్.పిగా నియమితులైన డాక్టర్ కె.తిరుమలేశ్వరరెడ్డి నగరంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్బంగ ఆయనకు అన్ని విభాగాల పోలీస్ ఉన్నతాదికారులు పుష్పగుచ్చాలు అందజేసి అభి నందించారు. అనంతరం ఎస్.పి మాట్లాడుతు నేరాల నియంత్రణలో పోలీస్ శాఖకు జిల్లా ప్రజల సహకారం ఎంతో అవసరమని తెలిపారు. నెల్లూరు జిల్లాను డ్రగ్సు రహిత జిల్లాగ తీర్చిదిద్దడమే తనముందున్న ప్రథమ లక్ష్యమని మరియు ఎంతటివారైన చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేదిలేదని స్పష్టంచేశారు. త్వరలోనే అన్ని సబ్‌డివిజన్ల పోలీస్ అధికారులతో పెండింగ్ కేసులపై సమీక్ష, రౌడీషీటర్స్, పాతనేరస్తులపై ప్రత్యేక నిఘా వుంచుతామని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు నెల్లూరు జిల్లా పోలీసులు ఎల్లవేళలా అందుబాటులో వుంటామని, జిల్లా ప్రజలకు ఏసమయంలోనైనా తాను అందుబాటులో వుంటానని తెలిపారు. నూతన ఎస్.పికి నెల్లూరు జిల్లా పోలీస్ సంక్షేమసంఘం సభ్యులు కలసి అబినందించారు. సభ్యులు మాట్లాడుతు తిరుమలేశ్వరరెడ్డి లాంటి వ్యక్తి ముక్కుసూటితనం విధులలో నిబద్దత పోలీస్ సిబ్బందిపై ఎల్లప్పుడు అభిమానాన్ని చూపించే వ్యక్తి నెల్లూరు జిల్లాకు పోలీస్‌బాస్‌గా రావడం హర్షించదగ్గవిషయమని తెలిపారు.

## జగన్మోహన్‌రెడ్డి పాలనపై గడపగడపలో మంచి స్పందన



**కావలి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనపై 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో ప్రజాస్పందన ఎంతో బాగుందని వైసిపి జిల్లా అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. కావలి పట్టణంలో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం వందో రోజు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని బుధవారం ఈ వేడుకలు అంబరాన్ని తాకాయి. ఉదయం నుంచి పట్టణంలో బాణాసంచా విపరీతంగా కాల్చి ఆనందాలను వ్యక్తం చేశారు. కటౌట్లతో ముంచెత్తారు. పాతవూరులో గడపగడప కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిలు ప్రచారం చేశారు. పాతవూరు కృష్ణుడు బొమ్మ సెంటర్‌లో బహిరంగ సభను నిర్వహించారు. కావలి సీనియర్ వైసిపి నేత, ప్రముఖ రియల్టర్ జనిగర్ల మహేంద్ర యాదవ్ ఈ వంద రోజుల వేడుకల కార్యక్రమాన్ని తన భుజస్కందాలపై వేసుకొని విజయవంతం చేసి అందరి ప్రశంసలు అందుకున్నారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య, మహిళల హారతుల మధ్య వేమిరెడ్డికి, ప్రతాప్‌కుమార్‌రెడ్డికి అపూర్వ స్వాగతం లభించింది. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఈ నేతలు జ్యోతిప్రజ్వలన చేసి మాట్లాడారు. రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో జగన్మోహన్‌రెడ్డి ఆయన అనుకున్న స్థానాలతో పెద్ద విజయం సాధిస్తారన్నారు. కావలి నియోజకవర్గంలో రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి మూడో సారి ముచ్చటగా మంచి విజయం సాధిస్తారన్నారు. ఈ రాష్ట్రంలో జగనన్న సంక్షేమ పథకాల ఫలాలు అర్హులందరికి చేరడంతో గడపగడప కార్యక్రమం మంచి స్పందన లభించిందన్నారు. జగనన్నను దీవించి అండగా వుండాలన్నారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం వందో రోజు కార్యక్రమానికి సియం జగన్మోహన్‌రెడ్డికి అత్యంత ఆప్తులు తన సోదరులు రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి విచ్చేయడం ఎంతో ఆనందంగా వుందన్నారు. కావలి నియోజకవర్గంలో ఎన్నో గ్రామాలకు తాగునీరు, వాటర్‌ప్లాంట్లు ఏర్పాటు చేసిన ఘనత వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నకు దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు పెద్దపీట వేశారన్నారు. నాడు-నేడు పథకం ద్వారా పాఠశాలల అభివృద్దికి 55 వేల కోట్ల రూపాయలు వెచ్చించారన్నారు. నవరత్నాలలో జగనన్న చెప్పిన విధంగా పేద, బడుగు, బలహీన వర్గాల అక్కచెల్లెమ్మలకు, అన్నదమ్ములకు, అవ్వాతాతలకు, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ఫలాలు అందజేశారన్నారు. కావలి నియోజకవర్గంలో రెండో కారు పంట వేసుకునేందుకు నీళ్ల సమృద్ధిగా వున్నాయని నీటితో చెరువులన్ని నిండి వున్నాయన్నారు. కావలి నియోజకవర్గాన్ని అభివృద్ది పథం వైపు పరుగులు తీయిస్తానన్నారు. కావలిని కనకపట్నం చేస్తానని ఎమ్మెల్యే హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. తెలుగుదేశం పార్టీపై విమర్శలు గుప్పించారు. అనంతరం వందలాది మందికి భోజన సౌకర్యం కల్పించారు. షాడో ఎమ్మెల్యేగా వ్యవహరించిన మన్నెమాల సుకుమార్‌రెడ్డి పార్టీ నుంచి సస్పెండ్ కావడం, ఆయన పార్టీలో లేకపోయినా ఈ వంద రోజుల వేడుకల్ని ఊహించని రీతిలో విజయవంతం చేశామని వైసిపి ద్వితీయ శ్రేణి నాయకులు బాహాటంగా చెప్పడం కొసమెరుపు. ఈ కార్యక్రమాలలో కావలి ఎయంసి ఛైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, రాష్ట్ర గౌడ సంఘం డైరెక్టర్ నాయుడు రాంప్రసాద్, కావలి ఎంపిపి కొండమ్మ, మాజీ మున్సిపల్ ఛైర్మన్ నగళ్ళ శ్రీనివాసకిరణ్, జెడ్పీటీసీ జంపాని రాఘవులు, వైసిపి నేతలు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, కనమర్లపూడి వెంకట నారాయణ, కుందుర్తి శ్రీనివాసులు, షాహుల్ హమీద్, పొనుగోటి అనూరాధ, చెన్ను ప్రసాద్‌రెడ్డి, అయ్యవారు కృష్ణారెడ్డి, రియల్టర్లు కాటా శ్రీనివాసులురెడ్డి, శ్రీనిధి డెవలపర్స్ అధినేత వేముల చెన్నకేశవులనాయుడు, కేతిరెడ్డి బాలకృష్ణారెడ్డి, కలవకూరి సుగుణకుమార్‌రెడ్డి, కలగయ్య, వడ్లమూడి వెంకటేశ్వర్లు, పరుసు మాల్యాద్రి, సిఎస్ డిటి పొనుగోటి వెంకట్రామిరెడ్డి, ఈతముక్కల చందురెడ్డి, విజయకుమార్‌రెడ్డి, బొగ్గవరపు వెంకట సత్యనారాయణ, తదితర వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మున్సిపల్ ఇన్‌చార్జ్ కమిషనర్ శ్రీనివాసరావు, డిఎస్పీ వెంకట రమణ, వన్‌టౌన్ సిఐ శ్రీనివాసులు, కావలి, ఉదయగిరి నియోజకవర్గాల్లోని పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గాలి గంగమ్మ ఆలయం వద్ద పూజలు నిర్వహించారు. భారీగా పొదుపు మహిళలు, వార్డుల్లోని మహిళలు పాల్గొన్నారు.

## అరాచకాలకు మారుపేరు జగన్



**నెల్లూరు ఏప్రిల్ 12, ప్రభాతవార్త-వైద్యం** అరాచకాలకు మారుపేరు జగన్ అని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి. చంద్రమోహన్‌రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించాడు. బుధవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో సోమిరెడ్డి పాత్రికేయులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఇంతవరకు ఎవరు కూడా పిర్యాదు చేయలేదని, మరి సీఐడీ పోలీసులు ఎందుకు రామోజీరావుని అరెస్టు చేయాలని చూస్తున్నారో అర్థం కావడంలేదన్నారు. వైసీపీ సర్పంచ్‌లు ఒక సభ పెట్టుకుని పంచాయతీలకి నిధులను ప్రభుత్వం లాగేసుకుంటున్నారని కనీసం మా అవయవాలను అమ్ముకునేందుకు అనుమతి కావాలని కోరుతున్నారని సోమిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతకంటే దౌర్భాగ్యం మరొకటి ఉందాని చంద్రమోహన్‌రెడ్డి మండిపడ్డారు. కాంట్రాక్టర్లు ఈఎంసీని కలిసి మార్చి ఎడింగ్ పూర్తి అయినా కొంతలో కొంతైనా మేము చేసిన పనులకు నగదు చెల్లింపులు చెయ్యాలని కోరారన్నారు. జగన్ ప్రభుత్వాన్ని రోడ్డు మీద పెట్టేశాడని ధ్వజమెత్తారు. సీఎఫ్ఎంఎస్-1 సిస్టమ్ తెచ్చింది చంద్రబాబునాయుడని ఆయన గుర్తుచేశారు. ఏ కాంట్రాక్టర్ అయితే మొదటసారి వర్క్ పూర్తిచేసి కంప్యూటర్లో ఎంటర్ చేస్తారో వారికి తొలిప్రాధాన్యతను ఇచ్చి తక్షణమే వారికి ఆ బిల్లులను టీడీపీ హయాంలో అందచేసేవారన్నారు. మార్చి ఎండింగ్‌లోపు బిల్లులను అందచేసేవారన్నారు. నేడు సిస్టమ్‌లోనే కాంట్రాక్టర్ పనులు పూర్తి చేసినట్లు అప్‌లోడ్ కాకపోతే, పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు ఎలా ఇస్తారని సోమిరెడ్డి ప్రశ్నించారు. ఇలాంటి పరిస్థితులు చూస్తూంటే సీఎం ఏమి చేస్తున్నాడో అర్థం కావడంలేదని చంద్రమోహన్ మండిపడ్డారు. వాస్తవాలు రాస్తే కక్షసాధింపులు చేపడతారాని ఆయన ప్రశ్నించారు. టీడీపీ ప్రతికైన చైతన్య రథంకి దానికి నోటీసులు ఇవ్వడం నియంత పాలనను తలపిస్తోందన్నారు. ఏపీ చరిత్రలో ఇలా నీచంగా ప్రవర్తించే సీఎంని ఇప్పటి వరకు ప్రజలు చూడలేదని, ఇకపై చూడబోరన్నారు. త్వరలోనే జగన్‌కి ప్రజలు తగిన బుద్ధి చెప్పనున్నారన్నారు. ఈ సమావేశంలో సోమిరెడ్డితోపాటు బొమ్మి.సురేంద్ర పాల్గొన్నారు.

## కార్పొరేషన్ బడ్జెట్‌ను ఆమోదించిన మేయర్ స్రవంతి

**ఎత్తులు...పై ఎత్తులకు వేదికగా నిలిచిన సమావేశం**

**సర్వసభ్య సమావేశ తేదీ కోసం పట్టబట్టిన పలువురు కార్పొరేటర్లు**

**హుందాగా వ్యవహరించిన డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్**





**నెల్లూరు కార్పొరేషన్, ఏప్రిల్12, ప్రభాతవార్త** నెల్లూరు నగరపాలక సంస్థ బడ్జెట్ సమావేశం వాగ్వాదాలతో రసాభాసగా మారింది. కౌన్సిల్ హాల్‌లో బుధవారం ప్రారంభమైన సమావేశంలో ఎత్తులు...పై ఎత్తులకు వేదికగా నిలిచింది. ముందుగా మాజీ కార్పొరేటర్ మృతికి మౌనం పాటించారు. అనంతరం డిప్యూటీ మేయర్లు రూప్‌కుమార్ యాదవ్, ఖలీల్ అహ్మదల ప్రసంగాలతో బడ్జెట్ సమావేశము ప్రారంభమైంది. సర్వసభ్య సమావేశం ఎప్పుడు నిర్వహిస్తారో కచ్చితమైన తేదీ ప్రకటించిన తర్వాత మాత్రమే బడ్జెట్ సమావేశం కొనసాగించాలని వైసీపీ కార్పొరేటర్లు బొబ్బల శ్రీనివాస్ యాదవ్, మొయిళ్ల గౌరి, మూలే విజయభాస్కర్‌రెడ్డిలతో పాటు మరికొందరు కార్పొరేటర్లు పట్టుబట్టారు. మేయర్ స్రవంతి సైతం తగ్గేదేలే అనే విధంగా అధికారులతో మాట్లాడి ఒక తేదీ చెబుతామని చెప్పడంతో ఒక్కసారిగా గందరగోళ పరిస్థితి నెలకొంది. కానీ కార్పొరేటర్లు కూడా కచ్చితమైన తేదీని ఇప్పుడే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఒక దశలో పలువరు కార్పొరేటర్లు గొడవకు దిగడంతో ఒక ఎస్టీ మహిళ అయిన తనను ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఆ సభకు 10నిమాషాల పాటూ వాయిదా వేసి డిప్యూటీ కమీషనర్, కౌన్సిల్ సెక్రటరీతో మేయర్ తన ఛాంబర్‌లో సమావేశం అయ్యారు. సర్వసభ్య సమావేశంపై చర్చించారు. తిరిగి ప్రారంభమైన సభను ఉద్దేశించి మేయర్ స్రవంతి మాట్లాడుతూ ఈ నెల 24వ తేదీనా సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. సంతృప్తి చెందని పలువురు కార్పొరేటర్లు ఇంకా ముందుగా సర్వసభ్య నిర్వహించాలని పలువురు కార్పొరేటర్లు మళ్లీ డిమాండ్ చేశారు. ఎత్తుకు...పై ఎత్తులకు వేదికగా నిలిచిన బడ్జెట్ సమావేశంలో మేయర్ సభ్యులతో సమర్థవంతంగా, హుందాగా వ్యవహరించి బడ్జెట్‌ను పూర్తిస్థాయిలోప్రవేశపెట్టి ఆమోదించారు. అనంతరం బడ్జెట్ ఆమోదించడానికి సహకరించిన సభ్యులకు ధన్యవాదాలు తెలిపి సమావేశంను ముగించి అక్కడి నుండి వెళ్లిపోయారు. ఈ సమావేశం మొత్తం డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ హుందాగా వ్యవహరించి, సభకు పలు సూచనలు చేస్తూ వచ్చారు.

**ప్రణాళికాబద్ధంగా బడ్జెట్ కేటాయింపులు**

నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజనుల్లో అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా నిర్వహించేలా నూతన బడ్జెట్ రూపొందించామని కార్పొరేషన్ మేయర్‌స్రవంతి పేర్కొన్నారు. మేయర్ అధ్యక్షతన 2022 -23 ఆర్థిక సంవత్సరం యొక్క సవరించిన బడ్జెట్ అంచనాలు రూ.507,56,85,545 లు, 2023-24 బడ్జెట్ అంచనాలు రూ.716,49,03,000లకు కౌన్సిల్ వారిచే ఆమోదించడము జరిగినది. నగర వ్యాప్తంగా మౌలిక సదుపాయాల కల్పనకు నూతన బడ్జెట్‌ను కేటాయించడం జరిగిందని మేయర్ తెలిపారు. ప్రజా ప్రతినిధులు ప్రస్తావించిన వివిధ స్థానిక సమస్యలను, అంశాలను పరిష్కరించేందుకు కార్పొరేషన్ అధికారులు పూర్తి స్థాయిలో సహకరించాలని మేయర్ ఆదేశించారు. డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ సమావేశంలో అభివృద్ధి పనులు గురించి అడిగే హక్కు సభ్యులకు ఉంటుందన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు అవసరమైన అన్ని వసతులను ఏర్పాటు చేయాలని కోరారు. అధికారులు అభివృద్ధి పనులు చేయించే విషయంలో నాణ్యత ఉండేటట్లు చూసుకోవాలని కోరారు. ఫిర్యాదు వస్తే మిమ్మలను ఎవ్వరు కాపాడలేరని, గతంలో జరిగిన కొన్ని విషయాలు గుర్తు చేస్తూ వివరించారు. కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, ఇంచార్జి కమీషనర్, డిప్యూటీ కమీషన్ చెన్నుడు, అన్ని విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సంగంలో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు



**సంగం ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** మండలకేంద్రమైన సంగంలో ఆంజనేయస్వామి గుడి సెంటర్‌లో ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఆద్వర్యంలో మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని ఎంఇ జానకిరామ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు వేసవి సమయంలో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని చలివేంద్రం ఏర్పాటు చేసిన ఉపాధ్యాయుల్ని అభినందించారు.

## ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలి

**కావలి రూరల్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త** అర్హులైన ప్రతి ఇంటికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేయాలని కావలి 33వ వార్డు వైసిపి ఇన్‌చార్జ్ అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా తెలిపారు. కావలి 33వ వార్డులో స్థానిక శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం అమరా ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్, నువ్వే మా నమ్మకం జగనన్న కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వివరించి ఇళ్ల ముందు వారి అనుమతితో స్టిక్కర్లను అంటించారు. ఈ సందర్భంగా అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా మాట్లాడుతూ కులమతాలకు, పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించి అందరి మన్ననలు పొందిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని, కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని మరలా గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. ప్రజల ఉత్సాహం చూస్తుంటే రాబోవు రోజుల్లో వైసిపి ఘన విజయం సాధిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 33వ వార్డు వైసిపి నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గృహ సారధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు గడ్డిమోపులు దగ్ధం



**సైదాపురం ఏప్రిల్ 12 ప్రభాతవార్త** :మండల పరిధిలోని అనంత మడుగు పంచాయితీ పరిధిలో ఉన్న గంగదేవిపల్లిగ్రామంలో పాములూరు వీరాస్వామికి చెందిన సుమారు వెయ్యి గడ్డిమోపులు ప్రమాదవశాత్తు నిప్పు అంటుకోవడంతో బుధవారం దగ్ధమైయ్యాయి. దీంతో స్దానికులు వెంటనే ఫైర్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వడంతో వెంటనే స్పందించి ఫైర్ అధికారి పి .చలమయ్య ఆద్వర్యంలో సిబ్బంది మంటలు అదుపు చేశారు. అప్పటికే గడ్డివాములు పూర్తిగా దగ్ధమౌడంతో రైతుకు సుమారు లక్షరూపాయాలు వరకు నష్టం వాటిల్లినట్లు వీరస్వామి తెలిపారు.

## గ్రామీణ పట్టణ ప్రాంతాల అభివృద్దికి బిజెపి ప్రభుత్వమే మార్గం




**కలువాయి ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** గ్రామాలలో పట్టణాలలో అన్ని ప్రాంతాలలో అన్న వర్గాల వారు అభివృద్ధి చెందాలంటే అందరికి సముచిత న్యాయం జరగాలన్నా ఒక్క బిజెపిపార్టీ అధికారంలోకి రావడమే సరైన మార్గం అని వెంకటగిరి నియోజకర్గ ఇన్‌చార్జి ఎస్ఆర్ నాయుడు పేర్కొన్నారు. వెంకటగిరి నియోజకర్గంలోని బిజెపి ఆవిర్భావ దినోత్సవంవారం రోజులు పాటు నిర్వహించే వారోత్సవాలలో భాగంగా బుధవారం స్దానిక పార్టీ కార్యలయం నందువిలేఖర్ల సమావేశంలో ఎస్ఎస్ఆర్‌నాయుడు మాట్లాడుతు బూత్ స్వశక్తి అభియాన్ కార్యక్రమానికి బూత్ కమీటిలు నిర్వహించి పార్టీ బలోపేతానికి కృషి చేయనున్నామని అన్నారు. కలువాయి మండలంలోని 43 బూత్‌లలో 11 మంది కమీటి సభ్యులను ఏర్పాటు చేయనున్నామని అన్నారు. అదే విధంగా ఏ ప్రాంతీయపార్టీ వచ్చిన మండలంలో అభివృద్ధి శూన్యమని ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉందన్నారు. ప్రదానంగా మండలంలోని సోమశిల, కండలేరు, కెనాల్ పనులు పూర్తి చేస్తామని ప్రస్తుత ప్రభుత్వం నాయకులు ప్రబల్బాలు పలుకగా పనులు మాత్రం పూర్తి స్దాయిలో నిలిపివేయడం జరిగిందని అన్నారు. కొందరు స్దానికంగా ఉండే నాయకులు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆపార్టీని ఆశ్రయించడం వారివారి పనులు చేసుకోవడం తప్ప పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకోసం పనిచేసే నాయకులు వెంకటగిరి నియోజకవర్గంలో కరువైయ్యారని విమర్శించారు. ఎందరో స్దానికేతరులు ఈప్రాంతంలో ముఖ్యమంత్రి పదవుల నుండి ఎన్నో పదవులలో అందలం ఎక్కడం వారి పబ్బం గడుపుకోవడం కోసమే రాజకీయాలు చేస్తున్నారని తీవ్రంగా ఆరోపించారు. వైసిపిలో ఉన్న ప్రస్తుత సమన్వయ కర్త ఎందరికో జీవనాధరమైన ఎస్ఎస్‌కె కెనాల్ పనులుపై దృష్టి సారించాలని ఆయనకోరారు. అదే విధంగా కేవలం ఎన్నికల సమయంలో ప్రాంతీయ పార్టీలు ప్రజల్ని మద్యపెట్టి ఓట్లు వేయించుకుంటున్నారని ఆ పార్టీలను దుయ్యబట్టారు. నీతిగా ఉన్న బిజెపి పార్టీ మాత్రమే అన్ని రంగాల అన్ని వర్గాల వారికి న్యాయం చేగలదని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా వెంకయ్యనాయుడు కేంద్ర మంత్రిగా ఉన్న సమయంలో నేషనల్ డ్రింక్ వాటర్ ప్రోగ్రాం ద్వారా వెంకటగిరి నియోజకవర్గానికి గత 8 సంవత్సరాల నుండి 112 వాటర్‌ప్లాంట్లు ఇప్పించడం జరిగిందని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా ఎన్నో పదకాలను రాష్ట్రంలో ప్రజలకు అందిస్తుండగా వాటికి ఎటువంటి ప్రచారాలకు తావులేకుండా చేయడం దురదృష్టకరమని అన్నారు. మిషన్ వాత్సల్య పథకం సంవత్సరం క్రితం అమలులో ఉండగా గత రెండు రోజుల నుండి ఈ పథకం గురించి ప్రచారం చేయడం ఈనెల 15 వతేది చివరి తేది అనడంతో ఎంత వరకు సమంజిసమని అన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు జి .మల్లికార్జున, పి చంద్రమోహన్ చౌదరి, రాపూరు పార్టీ మండలాద్యక్షులు దూడల పెంచలయ్య, నాయకులు, సన్నపునేని బ్రహ్మయ్య, రవీంద్ర, రమేష్, దాసరి రమణమ్మ, తదితరులు పాల్గోన్నారు.

## మాజీ సియం, బిజెపి నేత కిరణ్‌కుమార్‌రెడ్డిని కలిసిన పద్మావతి శ్రీదేవి



**కావలి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి, బిజెపి నేత నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిని నెల్లూరు జిల్లా బిజెపి ఉపాధ్యక్షురాలు పద్మావతి శ్రీదేవి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. విజయవాడ బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఆయనను పద్మావతి శ్రీదేవి బుధవారం కలిశారు. జాతీయ ప్రధాన కార్యదర్శి పురందేశ్వరి, జాతీయ కార్యదర్శి మాలతీరాణి, రాష్ట్ర మహిళా మోర్చ అధ్యక్షురాలు నిర్మలా కిషోర్‌లను కూడా పద్మావతి శ్రీదేవి కలిశారు.

## గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్ష

**అల్లూరు, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** అల్లూరులోని మహాత్మా జ్యోతిబాపులే గురుకుల పాఠశాలలో 2023-24 సంవత్సరానికి 5వ తరగతి ప్రవేశానికి దరఖాస్తు చేసిన విద్యార్థులకు ఏప్రిల్ 16వ తేది ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు పరీక్ష జరుగుతుందని పాఠశాల ప్రిన్సిపాల్ వి.వి.రమణ తెలిపారు. హాల్‌టికెట్లను వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవాలని తెలిపారు. అల్లూరు పోలీస్ స్టేషన్ ఎదురుగా గల ఆర్‌డిఆర్ కాలనీ నందు బాలికల గురుకుల పాఠశాలలో పరీక్ష నిర్వహించబడునని మరిన్ని వివరాలకు 9440393837 నెంబరులో సంప్రదించాలని కోరారు.

## కాండ్ర సతీష్‌నాయుడు సేవలు ప్రశంశనీయం




**బిట్రగుంట, ఏప్రేల్12, ప్రభాతవార్త:** బోగోలు మండలం ముంగమూరులోని భవాని ఎడ్యుకేషనల్ సొసైటి ఆద్వర్యంలో నిర్వహిస్తున్న అనాద కేంద్రానికి మండలానికిచెందిన నాగులవరం గ్రామస్తుడు సాఫ్ట్‌వేర్ ఇంజనీరైన కాండ్ర సతీష్‌నాయుడు తన దాతృత్వంతో ప్రతినెలా 15వేల రూపాయల నిత్యావసర వస్తువులు అందజేయడం ప్రశంశనీయమని బిట్రగుంట ఎస్.ఐ ఆదిలక్ష్మి కొనియాడారు. భవాని ఎడ్యుకేషనల్ సొసైటి ఆద్వర్యంలో నిర్వహించబడుతున్న ఆనాద శరణాలయానకి సతీష్‌నాయుడు సమకూర్చిన నిత్యావసర వస్తువులను ఎస్.ఐ ఆదిలక్ష్మి ఆదరణకేంద్ర డైరెక్టర్ కె.సింహాద్రిరావుకు అందజేశారు. గత రెండు సంవత్సరాలనుంచి ప్రతినెలా దాత అందించడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో కాండ్ర సతీష్‌నాయుడు, యువనేస్తం సభ్యులు బాపట్ల వెంకటపతి, కనకయ్య, పీట్ల ప్రత్యుష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు



**సైదాపురం ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమపథకాలు అర్హులైన లబ్దిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని ఎంపిడిఒ ఎం వెంకటేశ్వర్లు తెలిపారు. మండల పరిధిలోని చాగణం, కొమ్మిపాడు గ్రామాలలోని సచివాలయాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా హాజరు పట్టికలనుప పరిశీలించి పలు రికార్డులు తనీఖి చేశారు. గ్రామ సచివాలయాలలో విధులు నిర్వహిస్తున్న అధికారులు సిబ్బంది ప్రజలకు అందుబాటు ఉంటు అర్హులైన వారికి సంక్షేమపథకాలు అందిచేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సమయపాలన పాటించకుండా విధులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఆయన వెంట పంచాయితీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## ఉపాధి హామీ పనులపై సమీక్ష



**ఉదయగిరి ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** ఉదయగిరి మండలంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ హైజాక్ ప్రవీణ్ ఆద వ్యర్యంలోఉపాధీహామి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈకార యక్రమంలో ఉపాధీహామి పధకంలో అర్హులైన ప్రతి కుటుంబానికి వందరోజులు పని కల్పించడానికి సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. ఈనెల నుండి ఉపాధీ రోజు వారి వేతనాన్ని 257 రూపాయాలనుండి 272 రూపాయాలకు పెంచడం జరిగిందని తెలిపారు. కాబట్టి ఈవిషయాలను ఉపాధీ కూలీలకు వివరించి కొలతల్క ప్రకారం పనిచేసి ఎక్కువ వేతనం పొందే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. గ్రామ సభలలో ప్రతిపాధించిన పనులన్నింటికి త్వరితగతిన అంచనాలు రూపొందించి పనులు అందుబాటులోకి తీసుకొని రావాలని తెలిపారు. వేసవి తీవ్రత దృష్టిలో పెట్టుకొని ఉపాధీ పనులను ఉదయం 6 గంటల నుండి 11 గంటల లోపు పూర్తి చేసుకునే విదంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎపిఆర్‌జి శ్రీనివాసులు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఇమ్రాన్, తదితరులు పాల్గోన్నారు.

## 23 బస్తాల రేషన్ బియ్యం సీజ్



**కోవూరు, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** కోవూరు మండలం పెళ్లకూరు కాలనీ ప్రాంతంలో సీహెచ్ శ్రీనివాసులు అనే వ్యక్తి గృహంలో నిల్వ ఉంచిన 23 బస్తాల రేషన్ బియ్యాన్ని బుధవారం విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల దాడుల్లో సీజ్ చేశారు. సుమారు 50 వేలు విలువ చేసే 1107 కిలోల ఈ రేషన్ బియ్యాన్ని సీజ్ చేసి సివిల్ సప్లయిస్ గోడౌన్‌కు తరలించడం జరిగిందని సీఎస్‌డీటీ సీహెచ్ కృష్ణప్రసాద్ తెలిపారు. ఈ మేరకు శ్రీనివాసులుపై 6ఏ కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ దాడుల్లో విజిలెన్స్ డిపార్ట్‌మెంట్ ఐఓపీ పి. సుధాకర్‌రెడ్డి, ఎఫ్ఆర్‌వో కె. గోపాలకృష్ణ, తదితరులు ఉన్నారు.

## కెజీబీవీలలో ప్రవేశాలకు ధరఖాస్తుల ఆహ్వానం

**నెల్లూరు, ఏప్రిల్12 ప్రభాతవార్త-విద్య:** 2023-24 సంవత్సరంలో నెల్లూరు జిల్లా పరిధిలోని కస్తూర్భా గాంధీబాలిక విద్యాలయ(కెజీబీవీ) లలో 6, 11 తరగతుల్లో చేరగోరు బాలికల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి గంగాభవాని, సమగ్రశిక్షా అడిషనల్ కోఆర్టినేటర్ ఉషారాణిలు బుధవారం ఓ సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ కేజీబీవీల్లో అనుభవం కలిగిన ఉపాద్యాయులచే విద్యా బోధన జరుగుతుందన్నారు. విద్యార్ధినిలకు చదువుతోపాటూ పుస్తకాలు, బూట్లు, ఏకరూప దుస్తులు, మూడుపూటలా బోజనం, సాయంత్రం అల్పాహారం, రాత్రి పాలు, ఉచితంగా అందిస్తామని, కంప్యూటర్స్, చిత్రలేఖనం, క్రీడలు, డాన్స్, వంటి వాటిలో కూడా ప్రత్యేక శిక్షణ ఇవ్వటం జరుగుతుందన్నారు. జిల్లాలోని 12 కెజీబీవీల్లో దరఖాస్తులకోసం ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిందని, ఒక్కో సెంటర్‌లో ఆరవ తరగతిలో40సీట్లు, ఇంటర్‌లో 40సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. కావలి, సీతారామపురం కొండాపురం, ఉలవపాడు, వాలేటివారిపాలెం కేంద్రాల్లో ఎంపీసీ గ్రూపు, నందిపాడు, అనుమసముద్రంపేట లల్లో బైపిసీగ్రూపు, గుడ్లూరు లింగసముద్రం లలో హెచ్ఈసి గ్రూపు, మర్రిపాడు నందు అకౌంట్స్ మరియు టాక్సేషన్, కలిగిరిలో నర్సింగ్‌కోర్సు, కందుకూరులో డైరీ సైన్స్ కోర్సుల్లో శిక్షణ ఇవ్వటం జరుగుతుందన్నారు. అనాథ పిల్లలు, వీది బాలికలు, బడి బయట పిల్లలు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు, దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారికి తోలి ప్రాధాన్యత ఇవ్వటం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు 9908837107, 9849909132 నెంబర్స్‌కు కాల్ చేయ్యాలని వారు కోరారు.

## గ్రామస్తులతో డిఎస్పీ భేటీ



**ఉలవపాడు, ఏప్రిల్11, ప్రభాతవార్త:** మండలపరిధిలోని సుబ్బరాయుడు సత్రం గ్రామస్తులు గత కొన్ని రోజులుగా తమ గ్రామానికి రైల్వే అండర్ బ్రిడ్జి వద్దంటూ టెంట్లు వేసుకుని నిరసన చేపడుతున్న విషయం విధితమే. అయితే గ్రామస్తులు అంతా ఏకమై ఈ నిరసన విషయం పలువురు అధికారులకు విన్నవించుకున్నారు. వారు గ్రామస్తులకు నచ్చచెప్పే ప్రయత్నం చేసి విఫలంకావడంతో రంగప్రవేశం చేసిన కందుకూరు డిఎస్పీ కండే శ్రీనివాసరావు మరియు ఉలవపాడు ఎస్సై త్యాగరాజుసుబ్బరాయుడు సత్రం చేరుకొని గ్రామస్తులతో సమస్య గురించి ఆరా తీసి నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. గ్రామస్తులు అంతా ఒకే మాటమీద ఉండి వేస్తే ఫ్లైఓవర్ వేయండి లేదంటే ఏమి వద్దు అంటూ కరాకండిగా చెప్పడంతో ఈ విషయంపై అధికారులకు తెలిపుతామని చెప్పి వెళ్లారు.

## ఈ నెల 14న గ్రామ సభలు తప్పక నిర్వహించాలి



**కోవూరు, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** కోవూరు మం డలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఈ నెల 14వ తేది అంబేద్కర్ జయంతి సందర్భంగా తప్పనిసరిగా గ్రామ సభలు నిర్వహించాలని ఈవోపీఆర్డీ కల్పన తెలిపారు. ఈ మేరకు కార్యాలయంలో బుధవారం ఆమె మాట్లాడుతూ గ్రామ సభలు నిర్వహించి ప్రజలకు స్వచ్ఛ గ్రామాలపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచాలన్నారు. అదే సమయంలో పన్నుల వసూళ్లపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా స్పందన కార్యక్రమంలో వచ్చే అర్జీల పరిష్కారంపై ప్రత్యేక చొరవ తీసుకుని సకాలంలో వాటిని పరిష్కరించేలా సంబంధిత పంచాయతీ కార్యదర్శులు తగు చర్యలు తీసుకోవాలన్నారు.

# నూతన గ్రామకమిటీలు ఎంపిక



**వింజమూరు, ఏప్రిల్12ప్రభాతవార్త:** వింజమూరు మండలంలో ఎంఎస్‌పి , ఎమ్మార్పీఎస్ ,ఎంఎస్ఎఫ్ నూతన గ్రామ కమిటీలను ఎంపిక చేశారు. వింజమూరు మండలం గుండెమడకల గ్రామంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మల్లెల తిరుమలేశ్ మాదిగ , ఎంఎస్‌పి మండల ఇన్‌చార్జ్ జి. ఆనంద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథులుగా జిల్లా కన్వీనర్ అంబేద్కర్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ ఆదేశాల మేరకు గ్రామ కమిటీలను త్వరితగతిన ఏర్పాటు చేస్తున్నామన్నారు . బిజెపి అధికారంలోకి వచ్చిన 100రోజుల్లోనే వర్గీకరణ చేస్తామని చెప్పి , అధికారంలోకి వచ్చి 9సంవత్సరాలైనా ఇప్పటివరకు వర్గీకరణ చేయకపోవడం , అదేవిధంగా ఎస్సీ వర్గీకరణ ఊసే ఎత్తకపోవడం నమ్మించి మోసం చేస్తున్న బిజెపి పై మాదిగలు యుద్ధానికి సిద్ధం కావాలన్నారు. ఎస్సీ వర్గీకరణే ధ్యేయంగా మాదిగలను చైతన్యపరుస్తూ ముందుకు సాగుతామన్నారు . భవిష్యత్తు కార్యాచరణకై ఈనెల 17,18న తిరుపతిలో జరిగే ఎంఎస్‌పి, ఎమ్మార్పీఎస్ , అనుబంధ సంఘాల జాతీయ సమావేశాన్ని జయప్రదం చేయడంలో భాగంగా నూతన కమిటీని ఎన్నుకున్నా మన్నారు. అనంతరం ఎంఎస్‌పి గ్రామ అధ్యక్షులు గా గొల్లపల్లి మస్తాన్, ప్రధాన కార్యదర్శి శాగలమూరి ప్రసాద్, ఉపాధ్యక్షులుగా వడ్లపల్లి నర్సింహులు, గొల్లపల్లి సురేష్, ప్రచార కార్యదర్శి గొల్లపల్లి చిరంజీవిలు ఎంపికయ్యారు. ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులుగా వడ్లపల్లి బాల పెంచలయ్య, కార్యదర్శిగా ఎన్.ప్రవీణ్, ఉపాధ్యక్షులుగా జి.నాగరాజు, ఎన్.రవిచంద్ర, ప్రచార కార్యదర్శిగా దినకర్, ఎంఎస్ఎఫ్ గ్రామకమిటీ అధ్యక్షులుగా జి.నాగబాబు, ప్రధాన కార్యదర్శిగా వి.ప్రభాకర్, జి.చంద్రబాబు, ఉపాధ్యక్షులుగా భార్గవతేజ్, ప్రచార కార్యదర్శిగా జి.రాజు మాదిగలను ఎంపిక చేశామన్నారు. ఈకార్యక్రమంలో వడ్లపల్లి కృష్ణయ్య, చిన్నపెంచలయ్య, రాజా, నవీన్, ప్రసాద్ పాల్గొన్నారు.

# కసుమూరు దర్గాలో మంత్రి కాకాణి ప్రార్థనలు





## వేసవి తీవ్రత దృష్ట్యా తాగునీటి చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి

**బిట్రగుంట, ఏప్రిల్ 12 ప్రభాతవార్త** బోగోలు మండలంలో వేసవి దృష్ట్యా తాగునీటి చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ముఖ్యంగా జాతీయ రహదారి కప్పరాళ్ళతిప్ప వద్ద, తిప్పలోని ప్రభుత్వ కార్యాలయాల వద్ద వీటిని ఏర్పాటు చేసేందుకు స్వచ్ఛంద సంస్థలు తోడ్పాటునందించాల్సిన అవసరం ఎంతైనా వుంది. గతంలో కప్పరాళ్ళతిప్ప సెంటర్‌లో బిట్రగుంట పోలీస్ శాఖ సహకారంతో వీటిని ఏర్పాటు చేసేవారు. ఈ ఏడాది ఇప్పటి వరకు బోగోలు బజారు సెంటర్‌లో స్వర్గీయ అమరా బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ సాయిసేవకుల ఆధ్వర్యంలో మాత్రమే వీటిని ఏర్పాటు చేశారు. మిగిలిన చోట్ల వీటి ఆవశ్యకత వున్నా ఇంత వరకు ఎవరు ముందుకు రాకపోవడంతో ప్రజలు దాహార్తితో ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద అయితే వీటి తీవ్రత చాలా ఎక్కువగా వుంది. తక్షణమే స్పందించి వీటిని దాతల సహకారంతో ఏర్పాటు చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఎన్‌సిసిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించిన జవహర్‌భారతి



**కావలి రూరల్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త** నెల్లూరు ఎన్‌సిసి 24(ఎ) బెటాలియన్ వారు మంగళవారం విడుదల చేసిన బి సర్టిఫికేట్ ఫలితాల్లో కావలి జవహర్ భారతి డిగ్రీ కళాశాల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగింది. ఈ సందర్భంగా బుధవారం కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు. జవహర్ భారతి కళాశాల ఎప్పటి నుండో ఎన్‌సిసిలో ఒక ప్రత్యేకతను చాటుకుందని దీనిని ఈ విధంగానే విద్యార్థులు కొనసాగించాలని కృషి చేయాలని తెలిపారు. కళాశాల కరస్పాండెంట్ వి.సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ సింహపురి యూనివర్శిటీ ఫలితాల్లో కేవలం జవహర్ భారతిలోనే ఎన్‌సిసి ఆర్మ్‌డ్, నావల్ యూనిట్‌లు వున్నాయని దీనిని విద్యార్థులు సద్వినియోగపర్చుకోవడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రాజగోపాల్‌రెడ్డి, సెల్ఫ్ ఫైనాన్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.మాల్యాద్రి, అధ్యాపకులు డాక్టర్ పి.సుబ్రమణ్యంనాయుడు, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పి.ప్రసాద్‌రెడ్డి, ఆర్మ్‌డ్ యూనిట్ కేర్ టేకర్ కిరణ్‌కుమార్, నావల్ యూనిట్ కేర్‌టేకర్ టి.హరికృష్ణ, ఎన్‌సిసి విద్యార్థులను కళాశాల యాజమాన్యం అభినందించారు.

## చలివేంద్రాన్ని ఉపయోగించుకోండి



**సీతారామపురం ఏప్రిల్ 12 ప్రభాతవార్త** సీతారామపురం మండలంలోని బస్టాండ్‌సెంటర్‌లో మనం పౌండేషన్ చైర్మన్‌మన్నెటి వెంకటరెడ్డి సహకారంతో చలివేంద్రాన్ని టిడిపినాయకులు ప్రారంభించారు. అనంతరం మాజీ జడ్‌పిటిసి కలివెల జ్యోతి మాట్లాడుతు చలివేంద్రాన్ని మన్నెటి వెంకటరెడ్డి సహకారంతో ప్రారంభిచామని జూన్ నెల ముగిసేవరకు ప్రతి రోజు ఉచిత మంచినీటి ప్యాకిట్లుఉచిత మంచినీరు అందిస్తామని బస్టాండ్‌లో ఉన్న ప్రయాణికులకు ఇది సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీనాయకులు వెంకటేశ్వర్లు, ఎస్‌సిసెల్‌నాయకులు జాషువా, జయరాములు, పెద్దగౌస్, రమణయ్య, వెంకటేశ్వర్లు, రఘు, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి జగన్‌మోహన్‌రెడ్డే ముఖ్యమంత్రి



**బుచ్చి ఏప్రిల్ 11 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాలెం నగరపాలక పంచాయితీలోని 19 వార్డులో నగరపాలకపంచాయితీ వైస్ చైర్‌పర్సన్ కోటంరెడ్డి లలితారెడ్డి- వైసిపి నాయకులు కోటంరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో మానమ్మకం నువ్వే జగన్- మాభవిష్యత్తు నువ్వే జగన్ అనే కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతుకోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి నేతృత్వంలో ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఎక్కడికి వెళ్లిన ప్రజలు ఆదరిస్తున్నారని వారు తెలిపారు. మరోసారి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగారావాలని ప్రజలు కాంక్షిస్తున్నారని ఆమెతెలిపారు. ఈ సందర్భం గా ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ఇంటికి స్టికర్ వేసి, వారి సెల్‌పోన్‌కి కూడా స్టికర్ అంటించి ముమ్మరంగా ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకారక్రమంలో గృహసారదులు, కన్వీనర్లు, వైసిపి కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## నాగులవరం సచివాలయం ఆకస్మిక తనిఖీ



**బిట్రగుంట, ఏప్రిల్ 12 ప్రభాతవార్త** బోగోలు మండలం నాగులవరం గ్రామ సచివాల యాన్ని, ఎస్‌డబ్ల్యుపిసి కేంద్రాన్ని బుధవారం ఇవోపిఆర్‌డి శ్రీదేవి ఆకస్మికంగా తనిఖీ చేశారు.

సచివాలయంలోని రికార్డులను పరిశీ లించడంతో పాటు అటెండెన్స్, యూని ఫామ్, ప్రభుత్వ నిబంధనల మేరకు స్పందన కార్యక్రమం నిర్వహిస్తు న్నారా లేదా, ఎస్‌డబ్ల్యుపిసి ద్వారా చెత్త నుండి సంపద తయారీ అంశాలపై పరిశీలించారు. ఆమె వెంట సచివాలయ కార్యదర్శి, సిబ్బంది పాల్గొన్నారు.

## గుర్తుతెలియని మృతదేహం లభ్యం



**జలదంకి, ఏప్రేల్12, ప్రభాతవార్త:** జలదంకి మండలం చినక్రాకగ్రామ పడమటి పొలిమే ర్లలో కుమ్మరకొండూరు వాగువద్ద ఉలసబా డవలో బధవారం గుర్తుతెలియని మృతదే హం అభ్యమైంది. పోలీసుల కథనం మేరకు బాడవప్రాంతంలో కలిగిరి మండలం కుమ్మ రకొండూరుకు చెందిన ఓ జీవాలకాపరి తన జీవాల మేపుకు వెళ్ళగబాడవలో మృత దే హంకాలు బయటపడివుండడాన్ని గుర్తించా డు. దీంతో కంగారుపడిన ఆకుకుర్రోడు పరుగునవెళ్ళి సమీపంలో పొలంపనులు చేసుకుంటున్న వారకివి షయం తెలియజేశాడు. వారు వెంటనే సమాచారాన్ని గ్రామ వి.ఆర్.బాలకోటయ్యకు ఫోనుద్వారా సమాచార మందించారు. దీంతో వి.ఆర్.ఒ తన తలారులను వెంటబెట్టుకొని ఉలసబాడవ వద్దకు వెళ్ళి పరిశీలించి అనం తరం ఎస్.ఐ వీరేంద్రబాబుకు సమాచారమందించాడు.

ఎస్.ఐ హుటాహుటిన తన సిబ్బందితో సంఘటనా స్తలానికి వెళ్ళి పరికించిచూశాడు. తహసిల్‌దార్ పద్మావతి, డి.టి భరత్‌లుకూడా అక్కడకు వెళ్ళి అన్నివైపులా పరిశీలించారు. అప్పటికే చీకటిపడడంతో పంచనామా వంటి కార్యక్రమాలు గురువారం నిర్వహించనున్నట్లు తహసిల్‌దార్ తెలియజేశారు. మృతదేహం పూడ్చిపెట్టినవైనం, అక్కడ పడివున్న లుంగి, చొక్కా, పూడ్చి ముళ్ళ కంచె వేసిన విదం, అందులోను ఎటుచూసిన రెండుకిలోమీటర్లదూరంలో గ్రామాలు లేకుండుట నిర్మాన్యుష్య ప్రదేశంలో ఎవరో చంపి పడవేసివుంటారన్న అనుమానాలు స్తానికంగ వ్యక్తమవుతున్నాయి.

మృ తదేహం వార్త దావనంలా వ్యాపించడంతో చినక్రాక, కోదండరామపురం గ్రామలవారు చూసేందుకు పరుగులు తీశారు ఏది ఏమైనా విచారణలో అన్నివిషయాలు వెలుగులోకి రావలసివుంది.

## ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** జగనన్న కాలనీల్లో ప్రభుత్వం ఇంటి స్థలాలు ఇచ్చిన లబ్దిదారులు ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. కోవూరు మండలం పడుగుపాడు గ్రామ పంచాయతీలో బుధవారం గృహ లబ్దిదారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహ నిర్మాణ శాఖ ద్వారా లబ్దిదారులకు కావల్సిన ఇసుక, సిమెంట్, కమ్ములు, అందజేయడం జరుగుతుందని, ఇటువంటి అవకాశాన్ని వారు సద్వినియోగం చేసుకుని నిర్మాణాలు వేగవంతం అయ్యేలా సహకరించాలన్నారు.

అన్ని జగనన్న కాలనీల్లో లబ్దిదారులకు కావల్సిన మౌలిక వస తులు కల్పించడం జరిగిందన్నారు. జడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత మాట్లాడుతూ లక్షలాది రూపాయలు విలువ చేసే ఇళ్ల స్థలాలను అర్హత కలిగిన పేదలకు ఇంటి స్థలాలు కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని పట్టాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు.

ఎవరు కూడా ఈ ఇంటి స్థలాలను అమ్ము కోవద్దని ప్రతి కార్యక్రమంలో ఎమ్మెల్యే ఈ విషయాన్ని లబ్దిదారులకు చెబుతున్నారన్నారు. ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేసి ఎమ్మెల్యేకు మంచి పేరు తేవాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీనారాయణ, గృహ నిర్మా శాఖ ఏఈ వెంకటేశ్వర్లురెడ్డి, పంచాయతీ కార్యదర్శి కృష్ణమోహన్, మండల సచివాలయాల కన్వీనర్ ప్రసాద్, తదితరులు ఉన్నారు.

## బ్లూ క్రాస్ సహకారంతో వీధి కుక్కలకు టీకాలు



**కోవూరు, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ పరిధిలో బ్లూ క్రాస్ సహకారంతో వీధి కుక్కలకు టీకాలు వేసే కార్యక్రమాన్ని బుధవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీహరి మాట్లాడుతూ మండలంలోని అన్ని పంచాయతీల్లో ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేలా పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి, గ్రామ సచివాలయ ఉద్యోగులు, బ్లూ క్రాస్ సభ్యులు ఉన్నారు.

## జైభారత్ సామాజిక విప్లవ రణభేరి జయప్రదం చేయండి



**సైదాపురం ఏప్రిల్ 12 ప్రభాతవార్త** ఈనెల 16 వ తేదిన విజయవాడలో జరిగే జైభారత్ సామాజిక విప్లవ రణభేరి రాష్ట్ర సదస్సు జయప్రదం చేయాలని రాష్ట్ర నాయకులు శ్యామ్‌సుందర్, తలారి నాగరాజు కోరారు. మండలకేంద్రమైన సైదాపురం పంచాయితీ కార్యాలయం వద్ద రణభేరి కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఎస్‌సి, ఎస్‌టి, బిసిహక్కులపై పోరాడుతన్న సంస్ధ జైభారత్ అని వారు తెలిపారు.

## రానున్నది వైసీపీ పాలనే

**CHANGE OF NAME**
From PRATHAP SATHYAM as PEDATHAPU DURGAIAH inform anybody have objections to
**PEDATHAPU DURGAIAH**
Cell: 9059659699

**కోవూరు, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ పరిధిలో బుధవారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, గ్రామ సర్పంచ్ లక్ష్మీనారాయణలు ఇంటింటికీ వెళ్లి జగనన్న స్టిక్కర్‌ను అంటించడమే కాకుండా లబ్దిదారులతో గత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి ఉన్న తేడాను



అడిగి తెలుసుకుని బుక్‌లెట్‌లో నమోదు చేసుకున్నారన్నారు. ఇప్పటికే ప్రజలు మరలా వైసీపీ ప్రభుత్వమే రావాలని నిర్ణయించుకున్నారని, ఈ విషయంలో ఎటువంటి డోకా లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ షేక్ అహ్మద్, ఎంపీటీసీ సభ్యురాలు షేక్ పర్వీన్, మండల సచివలయాల కన్వీనర్ ప్రసాద్, క్రాంతి, గృహ సారథులు ఉన్నారు.

మా నమ్మకం నువ్వే జగన్ కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం పంచాయతీ పరిధిలోని పలు ప్రాంతాల్లో మండల కన్వీనర్ సుబ్బారెడ్డి, గ్రామ సర్పచ్ శ్రీవాణి ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహించారు. ఎకనకడికి వెళ్లినా ప్రజలు తమనొంతో ఆదరిస్తున్నారని ఈ సందర్భంగా వారు తెలిపారు. మరోసారి ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యేగా ప్రసన్నకుమార్‌రెడ్డి రావాలని ప్రతి దగ్గర ప్రజలు ఆకాంక్షిస్తున్నారని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఉపసర్పంచ్ వెంకటేశ్వర్లు, నాయకులు మల్లికార్జున, జానా గౌడ్, అల్లం రాజా, కె. రాజమ్మ, శివారెడ్డి, అంజాద్, భాస్కర్, సుజని, ఉన్నారు.

## ఘనంగా సఫ్దర్ హాష్మీ జయంతి వేడుకలు




**కోవూరు, ఏప్రిల్ 12 ప్రభా తవార్త :** కోవూరులోని పా టూరు రోడ్డులో ఉన్న కామ్రే డ్ సీతాపోలయ్య భవనంలో బుధవారం ప్రజా నాట్య మండలి నెల్లూరు జిల్లా కమి టీ ఆధ్వర్యంలో సఫ్దర్ హాష్మీ 69వ జయంతి వేడుకలు కళాకారుల ఆధ్వర్యంలో ఘ నంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి శేషయ్య మాట్లాడుతూ ఉత్తరప్ర దేశ్‌లోని ఘజియాబాద్ జిల్లా జెండాపూర్ గ్రామంలో ప్రజా నాట్య మండలి ఆధ్వర్యంలో ప్రజలను చైతన్య పరిచే వీధి నాటకం ప్రదర్శిస్తుండగా సఫ్దర్ హాష్మీ ఆ నాడు కాంగ్రెస్ నాయకుల చేతిలో హత్యకు గురయ్యా రన్నారు. చదువుకునే రోజుల్లో వామపక్ష భావాజాలానికి సఫ్దర్ హాష్మీ ఆకర్షితుడై వీధి నాటకాల ద్వారా ప్రజ లను చైతన్యపరచాలని నిర్ణయించుకుని ఈ కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుబ్బారావు, అఫ్రోజ్, చాన్‌బాషా, హుమయూన్, కాలేషా, సురేష్, మల్లికార్జున, సుభాషిణి, రత్నమ్మ, నాగమ్మ, తదితరులు ఉన్నారు. అంతకుముందు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి పలు పాటలు పాడి సభను అలరింపజేశారు.

## మా నమ్మకం నువ్వే జగన్



**కోవూరు, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం పంచాయతీ పరిధిలోని పలు ప్రాంతాల్లో మండల కన్వీనర్ సుబ్బారెడ్డి, గ్రామ సర్పచ్ శ్రీవాణి ఆధ్వర్యంలో మా నమ్మ కం నువ్వే జగన్ కార్యక్రమాన్ని ము మ్మ రంగా నిర్వహించారు. ఎకనకడికి వెళ్లినా ప్రజలు తమనొంతో ఆదరిస్తున్నారని ఈ సందర్భంగా వారు తెలిపారు. మరోసారి ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మె ల్యేగా ప్రసన్నకుమార్‌రెడ్డి రావాలని ప్రతి దగ్గర ప్రజలు ఆకాంక్షిస్తున్నారని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఉపసర్పంచ్ వెంకటేశ్వర్లు, నాయకులు మల్లికార్జున, జానా గౌడ్, అల్లం రాజా, కె. రాజమ్మ, శివారెడ్డి, అంజాద్, భాస్కర్, సుజని, తదితరులు ఉన్నారు.

## జిఎంకె ట్రస్టు ఆధ్వర్యంలో వైద్యశాల పునః ప్రారంభం

**ఉదయగిరి ఏప్రిల్ 12 ప్రభాతవార్త** ఉదయగిరి మండలం గండిపాళెం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్నిజిఎంకె ట్రస్టు అధినేత గుంటుపల్లి మాలకొండయ్య చౌదరి పునఃప్రారంబించారు. 2020 వ సంవత్సరంలో షార్టుసర్క్యూట్ ద్వారా ప్రమాధవశాత్తు అగ్నికి ఆహుతి అయింది. అప్పటి నుండి మరమ్మత్తులకు నోచుకోని పిహెచ్‌సిని ప్రభుత్వ నాడు-నేడు పథకంలో భాగంగామరమ్మత్తులు చేయించి మరియు గుంటుపల్లి మాలకొండయ్య చౌదరి తన సొంత నిదులు వెచ్చించిఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల వసతులు కల్పించే విధంగా వైద్యశాలను తీర్చిదిద్దారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఉదయగిరి ఎంపిపి మూలే వినయ్‌రెడ్డి దంపతులుజడ్‌పిటిసి మోడి రామాంజనేయులు సుబ్బారెడ్డి, హాజరైయ్యారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న గండిపాళెం మాజీ ఎంపిటిసి పాముల రమణయ్య మాట్లాడుతు తాను ఎంపిటిసిగా ఉన్న కాలంలో వేరే మండలానికి కేటాయించిన ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని గండిపాళెంకి వచ్చే విధంగా శాయిశక్తుల కృషి చేశానని ఆ సందర్బంలో గండిపాళెం గ్రామపెద్దలు కూడా సహాయసహాకారాలు అందించారని తెలిపారు. చుట్టుపక్కల నుండి వచ్చే రోగులను గౌరవంతో వారికి వైద్యసేవలు అందించాలని ఖచ్చితంగా వైద్యసిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. అంతే కాకుండా వైద్యశాలకు ఏ అవసరం వచ్చిన జిఎంకె ట్రస్టు అధినేత గుంటుపల్లి మాలకొండయ్య చౌదరి తన సహాయ సహకారాలు అందిస్తారని తెలిపారు. ఈకార్యక్రమంలో గండిపాళెం సర్పంచ్ భారతి, వైస్ సర్పంచ్ గొల్లపల్లి కల్పన, వైద్యసిబ్బంది గ్రామ ప్రస్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## కందుకూరు పట్టణ ఎస్సైగా ఎస్‌కె ఎం.హనీఫ్

**కందుకూరు, ఏప్రిల్12, ప్రభాతవార్త** కందుకూరు పట్టణ ఎస్సైగా మహ్మద్ హనీఫ్‌ను నియమించారు. ఈ మేరకు ఆయన బుధవారం స్టేషన్‌కు వచ్చిబాధ్యతలు స్వీకరించారు. కిషోర్ బా బు స్థానంలో ఈయనను జిల్లా ఎస్పీ నియమించారు. నెల్లూ రు 1వ పట్టణం స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హనీఫ్ కం దుకూరుకు బదిలీ అయ్యారు. గూడూరురూరల్, నెల్లూరు, పెల్లుకూరు, చేజెర్ల పోలీస్ స్టేషన్‌లో గతంలో పనిచే శారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎస్సై మాట్లాడుతూ పట్టణంలో శాంతిభద్రతలకు ప్రాముఖ్యతనిస్తామని చెప్పారు. పేకాట, జూదం, కోడిపందాలు, మాదకద్రవ్యాలు, ఇసుక అక్రమరవాణా, అక్రమ మద్యం, అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారిపై కఠినచర్యలు తీసుకుంటామని చెప్పారు. ట్రాఫిక్‌నిబంధనలు కూడా పాటించాలని కోరారు.



## పారిశుద్ధ్య కార్మికులే ప్రత్యక్ష దైవాలు



**బుచ్చి ఏప్రిల్ 12 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలకం పంచాయితీలో సామాజిక సమరసతావేదిక ఆధ్వర్యంలో ఎస్ఎస్ కళ్యాణ మండపంలో 32 మంది పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక పంచాయితీ కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతు పారిశుద్య కార్మికులను సన్మానించడం మంచి సాంప్రదాయమని ఆయన నిర్వాహకులను అభినందించారు. అనంతరం జిల్లా ఆర్ఎస్ఎస్ ప్రముఖు బాలు సుబ్బారావు మాట్లాడుతు పనిని దైవంగా భావించే డిగ్నిటిఆఫ్ లేబర్ అని గుర్తించడం అభినందనీయమని వారిని సన్మానించడం చాలా మంచి కార్యక్రమని అభినందించారు. కౌన్సిలర్ డాక్టర్ ప్రత్యూష మాట్లాడుతు సమతా త్రిమూర్తుల జయంతులను ఈ నెలలో జరుపుకోవడం, మహాత్మజో ్యతిరావు పూలేని ఆదర్శంగా తీసుకొని ఆ కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా గొప్ప విషయమని ప్రశంసించారు. ప్రతి మహిళ చదువుకోవాలన్నది పులే దంపతుల లక్ష్యమని నేడు మహిళా అక్షరాస్యత పెరగడం చాలా సంతోషించ దగ్గ విషయమని అన్నారు. ఈకార్యక్రమంలో 25 మంది మహిళలను ఏడుగురు పురుషులను సన్మానిం చా రు. వారికి సాంప్రదాయ బద్దంగా బొట్టుపెట్టి, గంధంపూసి, పళ్లెంలో నూతన వస్త్రాలు బహుకరిం చా రు. ఈకార్యక్రమంలో సమరసతావేదిక జిల్లా అధ్యక్షులు నేలనూతల శ్రీదర్, జిల్లా కార్యదర్శి కేశవరావు, బుచ్చి గౌరవాధ్యక్షులు పణితి వెంకటరమణయ్య, అధ్యక్షులునరసింహమూర్తి, కార్యదర్శులుగండికోట సుధీర్‌కుమార్, రాయపూడి శరత్‌బాబు, మహిళా ప్రముఖ్ అనిత, ఇనుగూరు సుబ్బారావు, తదితరులు పాల్గోన్నారు.

## మరోసారి జగనన్నను ముఖ్యమంత్రి చేద్దాం



**సీతారామపురం ఏప్రిల్ 12 ప్రభాతవార్త** వైసిపి అధినేత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రిగా చేయాల్సిన బాద్యత ప్రతి ఒక్క కార్యకర్తపైన ఉందని ఉదయగిరి నియోజకవర్గం పరిశీలకులు మెట్టుకూరు ధనుంజయరెడ్డి తెలిపారు. బుధవారంసీతారామపురం మండలంలోని చిన్ననాగం పల్లి గ్రామంలో మానమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ధనుంజయరెడ్డి మాట్లాడుతు జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలనుప్రతి ఒక్కరికి వివరించాల్సిన బాధ్యత వైసిపి నాయకులు, కార్యకర్తలపైన ఉందని ఆయన తెలిపారు. రైతులకోసం రైతుభరోసా, ఆర్‌బికె సెంటర్‌లు, ధాన్యానికి మద్దతు ధర, పేదాల విద్యాభివృద్దికి అమ్మఒడి, విద్యాదీవెన, వసతి దీవెన పలు సంక్షేమ పథకాలు మంజూరు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని అన్నారు. ఈకార ్యక్రమంలో భాగంగా మాజీ జడ్ పిటిసి సభ్యులు దుగ్గిరెడ్డి గురవారెడ్డి, బిసి డైరెక్టర్ అల్లూరురాజు, చిన్ననాగంపల్లి సర్పంచ్ రామచంద్రారెడ్డి, దనుంజయరెడ్డిని శాలువాలు కప్పి ఘనంగా స్వాగతించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి పద్మావతి, మండల కన్వీనర్ సుబ్బారెడ్డి, మాజీ ఎంపిపి అబ్రహం, మాజీ వైస్ ఎంపిపి తిరుపతయ్య, కృష్ణారెడ్డి, చిడతల ఒబులేసు, నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## సమస్యలు తీర్చడానికే గడపగడపకు కార్యక్రమం



**కందుకూరు, ఏప్రిల్12, ప్రభాతవార్త** సమస్యలు వెనువెంటనే తీర్చేందుకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శాసనసభ్యుడుమానుగుంట మహీధర్‌రెడ్డి తెలిపారు. మండలకేంద్రమైన లింగసముద్రం బలిజపాలెం పరిధిలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఆయన ఇంటింటికి తిరిగి లబ్ధిదారుల జాబితాను చదివి వినిపించారు. ఆ జాబితాలో అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందించిన తీరును వారికి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యేమాట్లాడుతూ గత నాలుగేళ్లగా ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాల్లో భాగంగా అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అంద జేస్తున్నట్లు చెప్పారు. ప్రతి గ్రామంలో సచివాలయవ్యవస్థను ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతాల్లో పరిపాలనను కొనసాగేటట్లు చేయడం వైసీపీ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు హాజరైయ్యారు.

## రావణసేవ గ్రామోత్సవం



**మనుబోలు, ఏప్రేల్12, ప్రభాతవార్త:** మనుబోలులో శ్రీకా మాక్షితాయి సంగమేశ్వరస్వామి బ్రహ్మోత్స వాలు ప్రారం భమయ్యాయి. ఇందులో భాగంగ మంగళవారం రాత్రి రావణబ్రహ్మాపైన సంగమేశ్వరుడు ఊరేగాడు. పెంగాణి రామకృష్ణారెడ్డి ఉభయకర్తగ రావణసేవ గ్రామంలో సందడిగ సాగింది. ఈసందర్బంగ తప్పెట్లు, మేళాలు తీన్ మారు బుధవారం తెల్లవారు జామువరకు గ్రామోత్స వం జరిగింది. ఈనెల 14వతేది కండలేరు గట్టున శ్రీకా మాక్షితాయి సంగమేశ్వర స్వామి కళ్యాణం నిర్వహించేం దుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

## ఇదేం ఖర్మ రాష్ట్రానికి పున:ప్రారంభం

**నెల్లూరు ఏప్రిల్ 12, ప్రభాతవార్త- వైద్యం** జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల నేప థ్యంలో భాగంగా తాత్కాలికంగా వాయి దా పడిన ఇదేం ఖర్మ-మన రాష్ట్రానికి తిరిగి ప్రారంభిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ షేక్.అబ్దుల్‌అజీజ్ వెల్లడించారు. బుధవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో అబ్దుల్, నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిశీల కులు నెలబల్లి.భాస్కర్‌రెడ్డిలు నెల్లూరు రూరల్ నియోజకవర్గ క్లస్టర్, యూనిట్‌ల ఇన్‌చార్జ్‌లతో ఇదేం ఖర్మ-మన రాష్ట్రానికి కార్యక్రమంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు ఇంటింటికి తిరిగి వైసీపీ ప్రభుత్వ అసమర్ధతను తెలియచేయాలన్నారు. అనంతరం ఓటర్ వెరిఫికేషన్, హౌస్ మ్యాపింగ్, టెలిగ్రామ్ బాట్ వాడకంపై వారికి ప్రొజెక్టర్ ద్వారా శిక్షణ ఇచ్చారు.

## పట్టుకుంది మూడు ట్రాక్టర్లు- సీజ్ చేసింది ఒక్క ట్రాక్టర్

**సైదాపురం ఏప్రిల్ 12 ప్రభాతవార్త** మండల పరిధిలోని గులించర్ల గ్రామ సమీపంలో అక్రమంగా తెల్లరాయి తరలిస్తున్న ట్రాక్టర్‌ను పారెస్టు అధికారులు పట్టుకున్నారు. సెక్షన్ అధికారి అంకయ్య మాట్లాడుతు పెరుమాళ్లపాడు అటవి ప్రాంతం నుండిఅక్రమంగా తెల్లరాయిని గులించర్ల మీదుగా ట్రాక్టర్‌లో తరలిస్తున్నారనే సమాచారం రావడంతో వెంటనే స్పందించి ట్రాక్టర్‌ని పట్టు కోవడం జరిగిందని తెలిపారు. ఈట్రాక్టర్‌ని నెల్లూరులోని నగరవనంకి తరలించామని చెప్పారు. ఆయన వెంట బీట్ అధికారి గిరిజా తదితరులున్నారు. అయితే తెల్లరాయి అక్రమంగా తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకొని ఒత్తిళ్ళుతో రెండు ట్రాక్టర్లు వదిలివేసి ఒక ట్రాక్టర్‌ను మాత్రమే సీజ్ చేసినట్లు సమాచారం

## అంగన్‌వాడీ కార్యకర్తలతో ప్రత్యేక చర్చలు

**కోవూరు, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాజెక్టుల పరిధిలో ఇటీవల కాలంలో కేంద్ర ప్రభుత్వం సంబంధిత అంగన్‌వాడీ కార్యకర్తలకు ప్రోత్సాహక నిధులను పంపిణీ చేయడం విధితమే. ఈ మేరకు ఈ నిధులపై జిల్లాలోని పలు ప్రాజెక్టుల్లో సీడీపీవోలు, ఏసీడీపీవోలు , సూపర్‌వైజర్లు కమీషన్ల కోసం ఆరాట పడుతున్న విషయమై.. 'కమీషన్ల కోసం కక్కుర్తి' అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి స్పందన వచ్చింది. పలు ప్రాజెక్టుల్ల సీడీపీవోలు, ఏసీడీపీవోలు ఒక్కొక్క క్లస్టర్‌కు సంబంధించి ఇరువురు అంగన్‌వాడీ కార్యకర్తలను తమ కార్యాలయానికి ఈ విషయంపై చర్చించారు. ఈ సమచారం తాము ఎవ్వరికీ చెప్పలేదని, ఈ విషయాన్ని లిఖితపూర్వకంగా రాసివ్వాలని కొంతమంది సీడీపీవోలు అంగన్‌వాడీ కార్యకర్తలపై ఒత్తిడి కూడా తెచ్చారు. వాస్తవంగా కొన్ని ప్రాజెక్టుల్లో ఈ కమీషన్ల వ్యవహారం కూడా చర్చకు దారి తీసింది. కొతంమంది ఏసీడీపీవోలు , సూపర్‌వైజర్లు ఈ కమీషన్ల శాతాన్ని 15 నుంచి 17 వాతం వరకు ఇవ్వాలని కూడా ఒత్తిడి తెచ్చినట్లు సమాచారం. దీనిపై జిల్లా అధికారులు సమగ్రమైన విచారణ జరిపితే అనేక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.




# జగనన్న ప్రభుత్వంలో అందరికి సంక్షేమ ఫలాలు



**మర్రిపాడు, ఏప్రిల్12ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మర్రిపాడు మండలం పొంగూరులో ఆయన పర్యటించారు. తొలుత దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలోని పలు కాలనీల్లో పర్యటించిన ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి లబ్ధిదారులతో మాటాల్డఉతూ ఈసందర్బంగా వారికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాలుగు సంవత్సరాల కాలంలో అందజేసిన సంక్షేమ పథకాల బ్రోచర్లనుఅందజేసిన ఏవైనా సమస్యలున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే పర్యటనలో పలువురు చుక్కల భూముల సమస్యల గురించి ఆయన దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించారు. చుక్కల భూముల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే జిఒనెం 163ను విడుదల చేసిందని, సమస్య తెలిసిన వారి భూరికార్డును పరిశీలించి సమస్య పరిష్కారమైందని వెంటనే రెవెన్యూ అధికారులను సప్రందించాలని సూచించారు. అనంతరం గ్రామంలో చేనేత మగ్గాలను పరిశీలించారు. ముఖ్యమంత్రి నేతన్నలను ఆదుకునేందుకు నేతన్న నేస్తం పథకం ద్వారా వారిని ఆదుకుంటున్న విషయాన్ని తెలియజేశారు. పలువురు భూ సమస్యల విషయాన్ని ఆయన దృష్టుకి తీసుకురావడంతో ఈనెల 22న ఆత్మకూరుమున్సిపల్ కార్యాలయంలోజాయింట్ కలెక్టర్, ఆర్‌డిఒ, మండల రెవెన్యూ అధజకారులతో సమీక్ష జరుగుతుందని తెలిపారు. అనంతరం వైసిపి నాయకులు ఊరిబిండి పెంచలరెడ్డి అల్లుడు రాపూరు అనిల్ ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబసభ్యులను ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పరామర్శించారు. మృతిగల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో ఆత్మకూరు డెవలప్‌మెంట్ ఫోరం ద్వారా అనేక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. విద్యార్థుల కోసం డిజిటల్ క్లాస్ రూంలేర్పాటుపై చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇప్పటికే ఏఎస్‌పేట మండలం హసనాపురంలో విద్యార్థుల కోరిక మేరకు ఇన్వర్టర్ ఏర్పాటు చేశామన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో అవసరమైన అభివృద్ధి పనులను , సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో అందించేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి తెలిపారు.

# పాడిరైతుల కోసం వైఎస్‌ఆర్ సంచార పశువైద్యశాల



**మర్రిపాడు, ఏప్రిల్12ప్రభాతవార్త:** పాడిపంటలను సాగుచేస్తున్న రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలను చేపట్టారని , పాడి రైతులను ఆదుకునేందుకే వైఎస్ ఆర్ సం చార పశువైద్యశాలను ప్రారంభించామని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పొంగూరులో వైఎస్‌ఆర్ సంచార పశువైద్యశాలను ప్రారంభించారు. ఈసందర్బంగా ఆయన మాట ఆలడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి పాడిపై ఆధారపడి జీవించే రైతుల సౌలభ్యంకోసం వైఎస్‌ఆర్ సంచార పశువైద్యశాలను ఏర్పాటు చేశారని 1962 నెంబర్‌కు ఫోన్ చేయడం ద్వారా వాహనంలో వైద్యుడు, ఒక సహాయకుడు రైతుల వద్దకే వచ్చి వైద్యసేవలు అందిస్తారని, ఈ వాహాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ బొర్రా సుబ్బారెడ్డి, మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులునాయుడు, జెఎసి కన్వీనర్ మోహన్‌రెడ్డి, పొంగూరు నాయకులు ఎం. శ్రీనివాసులురెడ్డి, కొండారెడ్డి, యు. పెంచలరెడ్డి, తహసిల్దార్ పి. హేమంత్‌కుమార్, ఎంపిడిఒ మహ్మద్‌ఖాన్ , వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అట్టహాసంగా పర్వతరెడ్డి ఎమ్మెల్సీ ప్రమాణ స్వీకారం




**నెల్లూరు, ఏప్రిల్12 ప్రభాతవార్త-విద్య** బుధవారం వెలగపూడిలోని రాష్ట్ర శాసన మండలి ప్రాంగణంలో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ప్రమాణస్వీకార కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. మిత్రులు, ఉపాధ్యా యులు, బంధువులు, ఆత్మీయుల సమక్షంలో ఆయన ఎమ్మెల్సీగా ప్రమాణస్వీకారం చేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు తనపై నమ్మకంతో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా తూర్పురాయలసీమ ప్రాంతం నుం డి ఎమ్మెల్సీగా గెలిపించిన అధ్యాపకులకు, రుణపడి ఉంటామన్నారు. ప్రభత్వానికి, ఉపాధ్యాయులకు వార దిగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. గెలుపు తమప మరింత బాధ్యతను పెంచి దని తెలిపారు. అద్యాపకులు వారి సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి తనవంతు పాటుపడతామని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి, శాసన మండలి చైర్మన్ మోషేనురాజు, సభ్యులు ఉమారెడ్డి వెంకటేశ్వర్లు, కల్పలతారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అవకాశం వస్తే పోటీలో వుంటా: మెట్టుకూరు ధనుంజయరెడ్డి



**వరికుంటపాడు, ఏప్రేల్12, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పోటీచేయమని ఆదేశిస్తే తాను పోటీచేయడానికి సిద్దమేనంటు ఉదయగిరి నియోజకవర్గ వై.సి.పి పరిశీలకులు మెట్టుకూరు ధనుంజ య రెడ్డి అన్నారు. బుధవారం వరికుంట పాడులో జరిగిన జగనన్నే మాభవిషత్ కార్యక్రమానికి ముఖ్యఅతిదిగా పాల్గొన్న మెట్టుకూరు ధనుంజయరెడ్డి మాట్లాడుతు జగన్ పరిపాలనపై ప్రజలందరు సంతృప్తికరంగ ఉన్నారని 2024లోసైతం జగన్‌మోహన్‌రెడే ముఖ్యమంత్రిఅవుతారని అన్నారు. సంక్షేమ పదకాలతో ప్రజారంజిక పాలన సాగిస్తున్నారని సచివాలయ వ్యవస్తద్వారా నేరుగ ప్రజల సమస్యలు పరిష్కరిస్తున్నారన్నా రు. తనకుఅవకాశం కల్పిస్తే ఉదయగిరి నియోజకవర్గంలో పోటీచేయడానికి సిద్దమని తెలిపారు. అలాగే పరిశీలకుడిగ పార్టీ సిద్దాంతాలను అనుసరించి వర్గాలుగ విడిపోయిన వారందరిని ఏకం చేయడానికి కృషిచేస్తున్నానన్నారు. అందరు ఏకతాటిపైకివచ్చి పార్టీ కార్యక్రమాలు విజయవంతంచేస్తు 2024లో అభ్యర్ధి ఎవరైనా వారి గెలుపుకోసం కృషిచేయాలని అన్నారు. అనంతరం మండలపార్టీ కన్వీనర్ అంద్ర బాలగురువారెడ్డి, జట్. పి.టి. సి సభ్యుడు రావెళ్ళ నాగేంద్రల ఆద్వర్యంలో మానమ్మకం నీవేజగనన్న కార్యక్రమంలో భాగంగ అంద్రావారి పల్లి, వరికుంటపాడు బి.సి కాలనీలలో గడప, గడపకు తిరుగుతు సంక్షేమపదకాలు అందుతున్నాయా అంటు ప్రజలను అడిగితెలుసుకున్నారు. మానమ్మకం నీవే జగన్ అనే స్టిక్కర్లను గడప, గడపకు అం టించా రు. ఈ కార్యక్రమంలో సొసైటి అధ్యక్షుడు కామేపల్లి వెంకటరత్నం, టి కొండారెడ్డిపల్లి సర్పంచ్ ఏనుగు వెంకటేశ్వరరెడ్డి, వై.స ఎం, పి. మధు, మాజీ మండల కన్వీనర్లు గంగవరపు పుల్లయ్యనాయు డు, నాగభూషణం, మండల బూత్ కన్వీనర్ మానం మస్తానయ్య, వై. సి. పినేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కసుమూరు ఇఫ్తార్ విందులో మంత్రి కాకాణి

**వెంకటాచలం ఏప్రిల్ 12 ప్రభాతవార్త** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకోని కసుమూరు మస్తాన్‌వలీ దర్గాలో ముస్లీం సోదరులు ఏర్పాటు చేసిన కార్యక్రములో వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డి పాల్గోన్నారు. ముందుగా మంత్రి కాకాణి ముస్లీం సోదరులు ఘనంగా స్వాగతం పలికారు. దర్గాంలో ప్రత్యేక ప్రార్దనలు నిర్వహించి శాలువతో సన్మానించి ప్రసాదాలు అందజేశారు. అనంతరం ముస్లీం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో మంత్రి పాల్గోన్నారు. మంత్రి కాకాణి మాట్లడుతూ ముస్లీం సోదరులకు పవిత్రమైన రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనదిని భక్తి శ్రద్దలతో రంజాన్ మాసం నిర్వహించుకుంటారని తెలిపారు. రంజాన్ పం దుగను సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. వెంకటాచలం తహశీల్దార్ కృష్ణ, కసుమూరు సర్పంచ్ శివకుమార్, హే స్సేన్, నరసయ్య తదితరులుపాల్గోన్నారు.